


పేదరికం కన్నా-వాళ్లంతా తాము ఎదురు పడితే పొరపాటునైనా పలకరించేందుకు పడిన ఇబ్బంది గుర్తుకు వస్తే సిగ్గుతో హృదయం కుచించుకుపోతూ కల్గించే బాధ అది. గుట్టు చప్పుడు కాకుండా లేమితో చెలిమి చేస్తూ బ్రతకడం తాము అల వరచుకున్నా-వాళ్ళంతా "ఏదో ఆశిస్తూన్నాం" అని మాత్రం ఎందుకనుకున్నారో! ఆత్మాభిమా నం-ఆత్మ గౌరవంలాంటివి తమలాంటి వాళ్ళకి వుంటాయని వాళ్ళ ఊహకందివుండదు. కానీ-ఆ సున్నిత స్థితి గతుల్లో సైతం నవ్వుకోవడం నిజంగా గొప్ప హాయినిచ్చేది! ఆర్థిక దారిద్ర్యమే కానీ భావదారిద్ర్యం ఏనాడూ లేదు తమ ఇంట.

"నాకు నువ్వు నీకు నేనూ-మనకి మన పిల్లలంటూ" ఓదార్చుకోవడం ఆ ఇబ్బందుల్లో కొండంత ధైర్యాన్నిచ్చేది. ఆ ఆత్మ విశ్వాసంతోనే తన చుట్టూ అల్లుకున్న పిల్లల ప్రపంచంలో-వారి చిరు చేష్టలకి సంతోషిస్తూ-నిరంతరం వాళ్ళ బాగోగుల కోసం తాపత్రయపడుతూ-కను పాపల్లో దాచుకొని పెంచుకుందాం అంటూ కన్న

# ఎవరో కేక విని రాకపోయినా సరే...

## — ప్రియదర్శిని

వాచీ కేసి చూసుకొంటున్న కొడుకుని "టైమయిపోయిందా నాన్నా?" అనడిగింది నిర్మలమ్మ.

మౌనంగా తలూపాడు రాఘవ. వీడి అంతరాంతరాల్లోఎక్కడో తన పట్ల ప్రేమ వుంది అన్పించిందామెకి ఆ క్షణంలో. ఆ ఆలోచనకి ఆమె కళ్ళు లిప్తపాటు ఆనందంతో మెరిసాయి. "జాగ్రత్తమ్మా!" మౌనాన్ని తొలగిస్తూ అన్నాడు రాఘవ.

తలూపుతున్న తల్లిని "డబ్బులున్నాయిగా?" అన్నడిగేడు తిరిగి.

తలూపింది నిర్మలమ్మ కొడుక్కేసి చూస్తూ "అమ్మా! ఒక్క బుక్క పాయమ్మా" అంటూ ఏడ్చిన గారాలా తండ్రేనా వీడు? తన కొంగు పట్టుకు నడక నేర్చిన మురిపాల పాపడేనా వీడు ఎంత ఎదిగాడు! ఆ ఎదుగుదల తన కళ్ళకి స్పష్టంగా కన పడుతోంది.

రైలు చిన్నగా కదిలింది. కిటికీ చువ్వల మధ్య నుండి కొడుకు చేతుల్ని స్పృశిస్తూ అంది-"వస్తాను నాన్నా! జాగ్రత్త! కోడలికీ పిల్లలకీ జాగ్రత్తని చెప్పు!"

అన్నింటికీ తలూపుతూ "వెళ్ళగానే క్షేమంగా చేరినట్లు ఉత్తరం రాయమ్మా" అన్నాడు రాఘవ.

రైలు వేగాన్నందుకొన్న ప్రయత్నాన్ని గమనించి కొడుకు చేతులు వదిలేసింది నిర్మలమ్మ-రైలుతో పాటు అడుగులేస్తూ చేయూపుతున్న కొడుకుని చూస్తూ. రైలు ప్లాట్‌ఫారమ్‌ని దాటగానే నిర్లిప్తంగా సీటు వెనక్కి జారగిలబడి-కిటికీ గుండా అదృశ్యమౌతున్న దృశ్యాలని చూడసాగింది. కానీ, ఆమె కళ్ళముందు మాత్రం హృదయపు పొరల్లో గుప్తంగా దాగివున్న "గతం" కదలాడుతోంది. అందులో తనూ-తన కుటుంబం ఆమె చిన్న ప్రపంచం-కొడుకులు-వారి కుటుంబాలుగా ఎలా విస్తరించిందో స్పష్టంగా అగుపడుతుంది. ప్చ్! ఆనాటి తపన-తాపత్రయం! గుండెలో ఎక్కడో కలుక్కుమన్న ధ్వని బాధ! ఆ ధ్వని, ఆ బాధ ఆనాటి దారిద్ర్యం తాలుకువి మాత్రం కావు. తాము అనుభవించింది దారిద్ర్యమేనా! అన్ని అవసరాలకి మరో ఆలోచనకి తావీయకుండా ఖర్చు పెట్టేంత డబ్బు లేదానాడు. నిజమే! కానీ... కానీ... ఆ లేమికి ఓర్వలేక పరాన్న జీవులమై ఎవరి మీద వాల తాము అన్నట్టు చూస్తూ దూరం దూరం జరిగిన అయినవాళ్ళ ప్రవర్తన తాలుకు దెబ్బ ధ్వని అది.

కలలు... ఒకటా-రెండా? కానీ ప్చ్... ఒక్కో సంఘటనని నెమరువేసుకొంటున్న నిర్మ లమ్మ ఆలోచనలు,

"హయ్ ఆంటీ" అన్న పలకరింపుతో హఠాత్తుగా ఆగిపోయాయి. చేతిలో పుస్తకాలతో నిల్చుని వుందో అమ్మాయి-తన ఎదురు సీటు ఆవిడ్నే చూస్తూ!

"శర్మితా!" తలెత్తి చూసిన ఆవిడ ఆశ్చర్యంగా "నువ్వు ఢిల్లీలో వుండీ మా ఇంటికి రాలేదు కదూ?" అంది.

"సారీ ఆంటీ" ఆ అమ్మాయి నమ్రతగా సంజాయిషీ ఇచ్చుకొంది.

"కనీసం ఫోను చేయాల్సింది." అని-"ఇంతకీ నీసీటెక్కడ? వెళుతుంది కలకత్తాయేగా?" అనడిగిందావిడ.

ఆ అమ్మాయి నవ్వుతూ-"మీ ప్రక్కసీటు" అంటూ కూర్చుంది. నిర్మలమ్మ మొహాన్ని కిటికీ కేసి త్రిప్పుకుంది. ఆగిపోయిన ఆలోచనల్లో గతాన్ని చూసుకోవాలనుకుంది. కానీ... ఆమె కళ్ళ కన్నా

చెవులు చురుగ్గా పని చేస్తున్నాయని గ్రహించడానికి ఆమెకి ఎంతో సమయం పట్టలేదు. వారి సంభాషణ సాగుతోంది.

"ఎక్కడుంటున్నావు శర్మితా! ఈ మధ్య నీనుండి ఉత్తరాలు కూడా లేవు!"

"హాస్టల్లో ఆంటీ! ఇంట్లో ఒకర్తిని... పైగా వంటా అదీ టైం వేస్టుకదా! పైగా కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కి ప్రిపేరవ్వాలని ఆ ఇంటిని అద్దెకిచ్చాను."

"మరి ఫర్నిచరు?"

"అదంతా నా కోసం వుంచుకున్న రెండు గదుల్లో సర్దాను"

"మంచి పని చేసావు. ఇంటి అద్దె ఇవ్వడానికి బాధ పెట్టరు కదా!"

"ఉహు... కానీ ప్రతినెల మొదటివారంలో నేనే వెళ్ళి వసూలు చేసుకుంటాను ఆంటీ. వాళ్ళని తెచ్చి ఇమ్మంటే-నిర్లక్ష్యం చేస్తారేమోనని!"

"ఇందాకటి నుండి వింటోంది ఏమిటీ అమ్మాయి. సర్వస్వతంత్రురాలిని సర్వాధికారాలూ నావే అన్నట్టు మాటాడుతోంది, అనుకొంటూ కను కొలకుల నుండి ఆ అమ్మాయిని కాక ఆంటీ కేసి చూసింది నిర్మలమ్మ. ఆవిడ కళ్ళల్లో జాలి. నీకు ఎంతటి కష్టం వచ్చిందమ్మా అనుకొంటున్నట్టున్న సానుభూతి కల్గిన జాలి. రవ్వంత ఆశ్చర్యంతో ఈసారి ఆ అమ్మాయిని చూసింది. మహా అయితే 20-21 ఏళ్ళు వుంటాయేమో! జీన్స్ పాంటుపై లూజుగా వున్న టీ షర్టు వేసుకొని వుంది. నుదుట చిన్న బొట్టు-నిర్లక్ష్యంగా వేసుకున్న ముడి. "అప్పుడే అలంకరణ మీద మొహం మొత్తిందా ఈ అమ్మాయికి?' అనుకుంది నిర్మలమ్మ. ఆమెకి తన మనవరాళ్ళు గుర్తుకొచ్చారు. అలంకరణ కోసంవాళ్ళు తీసుకొనే శ్రద్ధ ఆసక్తి ఎంత చూపిస్తారు. ఆ మధ్య తను వూరుకోకుండా-"ఇలా రామ్మా బిందూ జడవేస్తాను" అంది. దానికి ఆ అమ్మాయి ఒహటే నవ్వు! పైగా చెల్లెలితో "బామ్మ నాకు జడవేస్తానంటోంది." అని చెప్పడం. తప్పేంటో తనకి అర్థం కాలేదు-వాళ్ళమ్మ, "ఫ్యాషన్‌గా మీరు వేయరేమోనని అత్తయ్యగారూ అని చెప్పాక తను నొచ్చుకుంది. కుదురుగా ముద్దుగా జడవేయడం-తనకి ఎంత ఇష్టమో!

ఈ లోపున వారి మధ్యజరిగిన సంభాషణ ఏమిటో నిర్మలమ్మకి తెలీదు. దానికి అట్టే చింతించ లేదామె.

"అంకుల్ ఎలా వున్నారాంటీ!" ఆ అమ్మాయి అడుగుతోంది.

"ఆయనకేం-మహారాజులా!" అంటూ నవ్వేసింది.

ఎందుకో ఓ నిముషం ఇద్దరూ నిశ్శబ్దమయ్యారు. దాన్ని త్రుంచుతూ అందావిడ. "నాన్నగారి ఆఫీసు తాలుకు పనులన్నీ అయిపోయినట్టేనా!"

"ఉహు మళ్ళీ వెళ్ళాలి ఆంటీ!" అంటూ ఆగిందామ్మాయి.

"ఒక్కోసారి అన్పిస్తుంది-ఎందుకీ పనులన్నీ చూసుకోవడం. వీటి వల్ల ఏం వస్తుంది-అని ఆ వచ్చే డబ్బు కన్నా ఎన్నో రెట్లు విలువ చేసే తండ్రి సాన్నిహిత్యమే లేనప్పుడు ఇవన్నీ ఎందుకూ అన్పిస్తుంది."

వాళ్ళద్దరి మధ్య నిశ్శబ్దం-నిస్సహాయతను కలుపుకున్న నిశ్శబ్దం. ఇబ్బందిగా కదులుతూ అందావిడ

"ఓ వారం రోజుల పాటు మా దగ్గర వుండకూడదా శర్మితా?" ఆ అమ్మాయి సమాధానాన్ని పొందకుండానే అంది తిరిగి.

"డాడీ ఆఫీసు తాలూకు పనుల్లో అంకుల్ ఏదైనా సహాయం చేయగలిగితే-నిర్మొహమాటంగా అడుగు ఆనందంగా చేసి పెడతారు."

తలొంచుకొనే "థాంక్యూ ఆంటీ" అని విపరీతమైన మానసిన ఒత్తిడికి గురైనట్లు-"నాకు తెలుసు ఆంటీ." అంది.

"నాకూ మీ దగ్గరికి రావాలని-సరదాగా గడపాలని వుంటుంది. సిమ్లాలో మనమంతా కలిసి వున్న రోజులు గుర్తుకు వస్తాయి. మీ దగ్గరికి రావాలని వున్నా బిడియంగా అమ్మ కొంగు చాటున నేను ఎలా దాక్కునే దాన్నో. "మా అమ్మాయికి అల్లరి చేయడం అస్సలు రాదు" అంటూ నవ్వేసే అమ్మకి "నేను నేర్పుతాను" అని మీరనడం అన్నీ గుర్తుకు వస్తాయి. మనమంతా కలిసి జరుపుకున్న దసరాలు దీపావళులూ... వీటన్నింటిని మించి అంకుల్‌ని చూస్తే నాకు డాడీని చూసినట్టే వుంటుంది." ఆమె కళ్ళల్లోకి సన్నటి నీటిపొర వచ్చి చేరింది. "విధాత అమ్మ నుదుట అలా కేన్సర్‌గీత గీయకుండా వుండి వుంటే-నాన్న వుండేవారేమో!

"మీరు చెప్పండి ఆంటీ! మిలటరీలో పని చేసిన వాళ్ళకి గుండెధైర్యం ఎక్కువ అంటారు కదా! ఎలాంటి పరిస్థితిని అయినా స్థయిర్యంతో ఎదుర్కొంటారంటారు కదా... అలాంటిది విదేశీ వైద్యం కూడా అమ్మని బ్రతికించలేక పోయిందన్న సత్యం తెలిసి నాన్న ఎందుకలా అయిపోయేరు?" అంటూ ప్రశ్నించింది.

ఆవిడ నిరుత్తర రాలైనట్టు నిస్సహాయంగా ఆ అమ్మాయి కేసి చూడసాగింది. నీ దుఃఖం నేనెరుగుదును తల్లీ అన్నట్టున్నాయి ఆ చూపులు. ఆవిడ సమాధానం ఇవ్వకపోయినా చెప్పసాగింది. ఆ అమ్మాయి-"మీకు తెలుసా ఆంటీ అమ్మ పోయాక-ఆవిడ ఎడబాటు నన్నెంత బాధిస్తున్నా నాన్నకోసం నాన్న తృప్తి కోసం-ఆయనను నవ్వించేందుకోసం-ఎన్ని ప్రయత్నాలు చేసేదాన్నో! అయినా మామూలుగా మసిలేవారు కాదు. నిరాశగా నిస్పృహగా తిరిగేవారు చివరికి నేను-

"డాడీ. మీరు నా కోసం డాడీ-నా కోసం జీవించండి" అంటూ ఎంతలా ప్రాధేయపడ్డానో. నా దీనత్వం, నిస్సహాయత ఎరిగి కూడా..." బుగ్గల మీదికి జారుతున్న కన్నీటి బిందువుల్ని ఎడమ చేత్తో తుడుచుకొంటూ అందామ్మాయి.

"మా అమ్మా నాన్నలది అపూరూపమైత్రి అనే గర్వం, ఆనందం కల్గుతాయి. కానీ వారిద్దరిలో ఒక్కరితోనైనా నాకలాంటి ప్రగాఢ స్నేహ సౌభాగ్యం కలగలేదే అని..." గుండెలోతుల్లోంచి గొంతుదాకా ఎగిసి వచ్చిన దుఃఖపు తెర ఆమె నడ్డుకొంది. అతి ప్రయత్నంతో "ఎక్స్‌క్యూజ్‌మీ" అంటూ వేగంగా టాయ్‌లెట్ వేపు అడుగులేసింది.

ఆశ్చర్యంగా ఆంటీ కేసి చూడసాగింది నిర్మలమ్మ. ఆమె హృదయాన్ని ఏదో బాధ చుట్టిముట్టినట్లయ్యింది.

"ఆ అమ్మాయి తల్లీ తండ్రీ ఇద్దరూ రెండేళ్ల తేడాలో చనిపోయారు. బెనర్జీగారని ఆ అమ్మాయి తండ్రి మా వారితో పాటు లెఫ్టినెంట్ కల్నల్‌గా మిలటరీలో పని చేసారు. వాళ్ళకి ఈ అమ్మాయి ఒక్కర్తే సంతానం." ఆవిడ కూడా మాటల్ని పొడిగించలేనట్టుగా డగ్గుత్తికతో "కానీ ఈ అమ్మాయి మాత్రం చాలా ధైర్యవంతురాలు. చాలా చాలా ధైర్యవంతురాలు" అని కళ్ళు తుడుచుకోసాగింది.



## గాయని
## శారదా రెడ్డి

సరిగమలతో సంగీత సౌధాన్ని నిర్మిస్తున్న వాణీ ఉపాసకురాలు, వాణినే తన పేరులో ఇముడ్చుకున్న శారదారెడ్డి ప్రజా నాట్యమండలిలో ఆలపించిన చైతన్య గీతాలు ఎందరో ప్రజల హృదయాలను కదిలించిన ఉప్పెన అలలైనాయి. దాదాపు 200లకు పైగా పాటలను సామాజిక ప్రయోజనాన్ని ఆశించి బుల్లి తెరపై ఆలపించిన శారదా రెడ్డి కళలు ప్రయోజన కారి కావాలంటారు. స్త్రీలు ఏ రం ంలోనైనా అభివృద్ధి సాధించాలంటే ఆత్మవిశ్వాసంఅలవరచుకోవాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వ్యక్తిగాకాక సమిష్టిగా కృషి చేస్తే ప్రయోజన సిద్ధి కల్గుతుందంటారామె. విమర్శలను సహృదయంతో స్వీకరించి పొరపాట్లు ఉంటే దిద్దు కోవాలనే మనస్తత్వం గల శారదా రెడ్డి పలు నాట్య ప్రదర్శనలకు, ఇతర కార్యక్రమాలకు తమ కోకిల స్వరంతో శ్రోతలకు మరింత ఉత్తేజాన్నందించారు.

– చిల్లర భవానీ దేవి

అన్ని బంధాలకన్నా విలువైన మానవతా బంధం కలిగిన నిర్మలమ్మని కూడా ఆ అవ్యక్త బాధ నిలువునా కమ్మేసింది.

•••

మూడు నెలల తరువాత... ఓ సాయంకాలం.

అమ్మా! తమ్ముడు ఉత్తరం రాసాడు. నిన్ను భువనేశ్వర్ పంపమని" అప్పుడే ఆఫీసు నుండి వచ్చి కుర్చీలో కూర్చుంటూ కొడుకు చెప్పే మాటలు వింది నిర్మలమ్మ.

"ఏ రోజు వస్తున్నావో... కోచ్ నెంబరు, బెర్త్ నెంబరు టికెట్ రిజర్వ్ చేయించి రాయమన్నాడు. స్టేషన్‌కి వచ్చి తీసికెళతాడట."

ఏ రకమైన సమాధానమూ ఇవ్వని తల్లిని ఆశ్చర్యంగా చూస్తూ అడిగాడతను. "ఏమ్మా? అక్కడికి వెళ్ళాలని లేదా. పోనీ..." అర్థాంతరంగా ఆగాడు తల్లి ఊహు... అనడంతో "మరి?" అంటూ ఆశ్చర్యంగా చూస్తున్న కొడుకుని-

"ఇప్పుడే ఆఫీసు నుండి వచ్చావు ముందు కాఫీ తాగుదువు గానీ" అంటూ లోపలికి వెళ్ళింది నిర్మలమ్మ.

ఆవిడ మనసులో రక రకాల ఆలోచనలు. ట్రైనులో తటస్థపడిన అమ్మాయి శర్మిత, తన భర్త పదే పదే జ్ఞాపకం వచ్చేరు. కొడుకులు ముగ్గురూ మూడు చోట్ల దాదాపు సెటిల్ అవుతున్నారు అన్పించినప్పుడు-

"ఏమిటండీ ఇది మనమిక్కడ-పిల్లలు ముగ్గురూ చెట్టుకొకరు పుట్టకొకరు అన్నట్టు మూడు చోట్ల. ఉద్యోగరీత్యానే అయినా కనీసం ఏడాదికి ఒక్కసారయినా అందరం కలిసి వుండడం లేదు. పోనీ మనమయినా వాళ్ళ దగ్గర వుందాం." అంటూ తను ఎంతో బేలగా అంది.


భర్త మాత్రం చిరు నవ్వుతో ఒంటరి తనం ఏమిటి వెర్రికాకపోతే" అంటూ త్రోసిపుచ్చేవారు.

"అంటే?-పిల్లలంటే మీకు మమకారం లేదా? వాళ్ళ దగ్గరుండాలనీ మనవలు మనవరాళ్ళతో ఆడుకోవాలని మీకు మాత్రం లేదా?" అంటూ రెట్టిస్తే

"పిచ్చిదానా" అన్నట్టు చూసి. "నీ కొడుకులకి నీ మీద ప్రేమలేదు అని నేను అనడం లేదు. వారి అవసరాలని తీరుస్తున్న ఓ స్త్రీ భార్య రూపంలో చేదోడు వాదోడుగా వుంది. వారి ఎడబాటు నిన్ను బాధిస్తున్నంత తీవ్ర స్థాయిలో వాళ్ళని బాధించడం లేదు నిర్మలా! అలాగని వాళ్ళని తప్పుగా అర్థం చేసుకోకు నిజానికి వాళ్ళు వారి జీవితాలని దిద్దుకొనే ప్రయాసతో వున్నారు. ఇంతకాలం నువ్వు నీ సంసారం కోసం పడిన తాపత్రయమే వాళ్ళు వాళ్ళ సంసారాల కోసం పడుతున్నారు. అయినా నీ అవసరం సహకారం వాళ్ళ కన్నా ఎక్కువ అవసరం వున్నవాణ్ణి నేను. అలాంటి నన్ను వదిలివేసి వాళ్ళ దగ్గరకు వెడతానంటావే మిటి?" అని ప్రశ్నించారు. చురుగ్గా, చూసింది తను, అందులో కొంటెతనం కూడా మిళితమయి వుందా అని.

అదే నవ్వుతో "కొన్నిసార్లు అవసరాలు అనుబంధాలని ప్రక్కకి తోస్తాయి. మరికొన్నిసార్లు అవసరాల కోసం అనుబంధాలనేర్పరుచుకోవాల్సిన ఆగత్యం ఏర్పడుతుంది. లోకం పోకడ మారుతుంది నిర్మలా! కుటుంబం అనే పదానికి నువ్వు జీర్ణించుకున్న అర్థం వేరు-ప్రస్తుత స్థితి వేరు. నీ కొడుకులు భార్యతో నీ దగ్గర వుండాలని ఆశించినట్టే ఆడపిల్లల తల్లి దండ్రులు కూతురు అల్లుడు తమ దగ్గర వుండాలని భావించవచ్చు. తప్పా? అది "కూడదు" అని సులభంగా మనసుకు నచ్చచెప్పుకున్నట్టే "ఇదీ వీలుకాదు" అనుకోవాలి. అసలు అందరూ కలిసి వుండాలా మానాలా అని కాదు. వృద్ధులైన తల్లిదండ్రులు కొడుకుల దగ్గర వుండవచ్చా కూడదా అని అలోచిస్తున్న తరుణం ఇది. అలా ఆశ్చర్యంగా చూడకు. లోకంలో జరుగుతున్న విషయంచెబుతున్నాను. ఎంతమంది వృద్ధులైన తల్లిదండ్రులు తమ సంతానంతో ఆనందంగా కాలం గడుపుతున్నారు చెప్పు. పిల్లలను కన్నందుకు పెంచి పెద్ద చేయడం తల్లి దండ్రుల కనీస బాధ్యత. వారి మీద తమ వృద్ధాప్యపు భారాన్ని వేయడం మాత్రం.... అవసరానవసరాలను బట్టి కాక హృదయంతో చేయాల్సిన పని అది" అంటూ ఆగి

"నీకిప్పుడు ఆ అవసరం లేదుగా. అనవసరంగా బుర్ర బద్దలు కొట్టుకుంటావెందుకు " అన్నారు. కానీ విపరీత ఆలోచనలు ఆక్షణం నుండి కలగసాగాయని తెలీదాయనకి. తమ ఇద్దరిలో



బొమ్మా బొరుసు

బొమ్మా బొరుసు వేసి ఒకొక్కసారి ఎవరు నెగ్గారో నిర్ణయిస్తారు. అదృష్టం వరిస్తుంది ఒక్కరినే.

*1988 మేఘాలయా శాసన సభకి జరిగిన ఎన్నికలలో ఖౌరవరా నియోజక వర్గం నుంచి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థికి ఇండిపెండెంట్ అభ్యర్థికి సమానంగా ఓట్లు వచ్చాయి! రిటర్నింగ్ ఆఫీసర్ నియమ నిబంధనలు అనుసరించి బొమ్మా బొరుసు వేశాడు. ఇండిపెండెంట్ అభ్యర్థి నెగ్గాడు!*

ఎవరో ఒకరు ఏనాడైనా ఒంటరి అయిపోక తప్పదు అప్పుడు? నిర్మలమ్మ భయపడినట్టే-తను ఒంటరి కావడం-తను భయాలని బయట పెట్టకుండానే కొడుకులు తమ దగ్గరికి తెచ్చుకోవడం జరిగింది. కొద్దికాలం తరువాత ప్రయాణంలో తటస్థపడిన శర్మిత ఆమెలో మళ్ళీ ఆలోచనలని రేపింది. ఆ అమ్మాయికి ఎవరున్నారు. తను ఇంకా జీవితపు తొలిదశలోనే కదా వుంది. అలాంటి అమ్మాయి ఒంటరిగా జీవిత పోరాటాన్ని సాగిస్తుందే తను, మనుషుల తత్వాలు, జీవితపు ఒడిదుడుకులని చవి చూసిన తను ఏ భయం వల్ల ప్రతి మూడు నెలలకి ఓ కొడుకు దగ్గరికి వెళుతోంది? దీనికి కారణం ఒంటరితనం తాలుకు భయమేనా లేక...? ఓ స్త్రీగాని పురుషుడు గానీ జీవితపు వివిధ దశల్లోని తమ భూమికల్ని సమర్థవంతంగా పోషించాక కూడా వృద్ధాప్యంలో ఎవరిదో అండ కోరడం మినహా మరేం చేయలేరా? తన విషయమే తీసుకుందాం-ఏ కొడుకు ఇంట్లో అయినా జరుగుతున్న తంతు ఒకటే-ఉదయం ఎవరి మానాన వాళ్లు తమ తమ పనుల మీద వెళ్ళిపోతే తను ఒంటరిగా వుండడం లేదా? మరి అలాంటప్పుడు ఈ వృద్ధాప్యం తాలుకు ఒంటరితనాన్ని స్థయిర్యంగా హుందాగా స్వీకరించి గడిపితే-?

వీళ్ళు ఆపేక్షతో వుంచుకొంటున్నారో లేక తల్లి ఇక ఎక్కడుంటుంది. మన దగ్గర కాక అనేజాలి వల్లనో-తెలీదు. కానీ వీళ్ళనుండి ప్రేమాభిమానాలు తప్ప జాలిని సానుభూతిని తను ఆశించడం లేదు. అందులోనూ తన సంతానం నుండి. ఆలోచనల్లోనే కాఫీ కలిపిచ్చానని-అది త్రాగడం పూర్తి చేసిన కొడుకు తన సమాధానం కోసం ఎదురు చూస్తూవున్నాడని నిర్మలమ్మ క్రింద పెడుతున్న కప్పు శబ్దంతో గ్రహించింది. పాతికేళ్ళు నిండని అమ్మాయిలో వున్న గుండె నిబ్బరం లేదా తనలో అనుకొని, అంది. "మీ నాన్నగారు పోయాక ఒంటరిగా వుండలేనేమో నన్న భయంతో ఇలా మీ అందరి దగ్గరా ఇంతకాలం వున్నాను. కానీ ఇప్పుడు ప్రతి మూడు నెలలకి నేను ప్రయాణాలు చేయలేను బాబూ. అలాగని ఏ ఒక్క కొడుకు దగ్గరో వుండడం నా కిష్టంలేదు. నాకూ ఓపిక తగ్గింది. అందుకని ఇక్కణ్ణుంచి నేను మనవూరు వెళ్ళిపోతాను. తమ్ముడికి, అన్నయ్యకి ఉత్తరాలురాయి ఈ విషయం గురించి. ఇకముందు మీ ముగ్గురన్నదమ్ములూ ఒకరినొకరు సంప్రదించుకుని ఎప్పుడు వీలయితే అప్పుడు అందరూ కలిసి నన్ను చూడడం కోసం రండి, అలాగయినా మీఅందరినీ ఒక్కచోట చూసే భాగ్యం కలుగుతుంది నాకు" ఓ నిముషం ఆగి అంది నిర్మలమ్మ "ఇది నాసలహా మాత్రమే కానీ ఆజ్ఞమాత్రం కాదని కూడా రాయి" అంది. మనసులో మాత్రం ఏటేటా తమ తమ అత్తవారిళ్ళకి తప్పని సరిగా వెళ్ళే కొడుకులు, తల్లి చూడ్డానికి వస్తారో రారో చూద్దాం అనుకొంటూ! □